# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 6 | మే | 2024 | పేజీలు : 4


## ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేరు: రేగా కాంతారావు



3లో





### ప్రజాజ్యోతి వరుస కథనాలతో...

# ఫ్లయింగ్ స్క్వాడ్ దాడులు

2లో

- బెల్ట్ షాప్ నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారి ఘాటు వ్యాఖ్యలు
- కొంచెమైనా బుద్ధి ఉండాలి.. కొన్ని రోజులు ఓపిక పట్టలేరా.?
- రాత్రి మావాళ్ళు వచ్చి చెప్పారు కదా.. ఆ మాత్రం సోయిలేదా.?
- భద్రాద్రి సాక్షిగా మద్యం మాఫియా దందాను పరోక్షంగా ఒప్పుకున్న ఎక్సైజ్ అధికారి

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

కంచె చేను మేసే చందంగా ఉంది భద్రాచలంలో ఎక్సైజ్ శాఖ అధికారుల తీరు. మామూళ్ల మత్తులో జోగుతూ పైకి మాత్రం గురువింద సామెతగా వ్యవహరిస్తున్నారు ఆబ్కారి శాఖ అధికారులు. ఎందుకు నిదర్శనమే ఆదివారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ జరిపిన దాడులు. వివరాల్లోకి వెళితే పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలంలో సందుకొక బెల్ట్ షాపు ఏర్పాటు చేసి పగలు, రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్న నేపథ్యంలో విసిగిపోయిన భద్రాచలం పట్టణ ప్రజలు పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు బెల్ట్ షాపుల గురించి ఫిర్యాదు చేశారు.

### ఆదివాసీలమైన...

# మాకు న్యాయం చేయరా..!




2లో ▶

- మాకు డబ్బులు వద్దు.. ఉపాధి కావాలి....!
- స్వేచ్ఛగా జీవించే హక్కు కావాలి...
- మేము ఎందుకు ఓటు వేయాలి..

మేము నివాసం ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించాలి. మా భూములలో గిరిజనేతరులకు ఐటీడీఏ ఇచ్చిన టెండర్లు రద్దుచేసి మాకు అవకాశం కల్పించాలని లేదంటే ఈసారి ఎన్నికల్లో ఓటు ఎవరికీ వేయమంటూ గిరిజనులు పోస్ట్ చేసిన ప్రకటన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి మండలానికి చెందిన ప్రశాంత్ నగర్ పంచాయతీలో గరిమెళ్ళపాడు గిరిజనుల ఆవేదన. మొర ఆలకించే నాధుడు లేక ఎంతోమంది అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసిన స్వచ్ఛమైన గిరి పుత్రుల గిరిజన దీన గాథ.

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

# కాసర్ల వారి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మే 5, ప్రజాజ్యోతి:**

తేద మణుగూరు పి వి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కాసర్ల రాజేశ్వరి–రామస్వామి దంపతుల కుమార్తె భువన ఓణిల అలంకరణ వేడుక, కుమారుడు సంజయ్ రామస్వామి పంచకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు .

# ప్రజాజ్యోతి వరుస కథనాలతో ఫ్లయింగ్ స్క్వాడ్ దాడులు





**భద్రాచలం, మే 5, ప్రజాజ్యోతి**

ప్రజల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేసిన భద్రాచలం ఎక్సైజ్ అధికారులు ప్రత్యక్షంగా సిండికేట్ దందాకు సహాయం అందిస్తూ పరోక్షంగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తు వచ్చారు. పై అధికారులు వస్తే స్థానిక అధికారులే సిండికేటు వ్యాపారస్తులకు సమాచారం అందిస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు ఆదివారం భద్రాచలం పట్టణంలోని బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడిన మద్యాన్ని సీజ్ చేయవలసిందిగా స్థానిక ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. ముందు స్థానికంగా లేనన్న ఎక్సైజ్ సీఐ తర్వాత అక్కడికి వచ్చి అక్కడే ఉన్న మీడియాను గమనించకుండా బెల్ట్ షాప్ నిర్వాహకుడిపై విరుచుకుపడ్డారు. కొన్ని రోజులు ఆగమని చెప్పాను కదా ఇంత కక్కుర్తి ఏమిటని మండిపడ్డారు. నిన్న రాత్రి రమేష్ చెప్పలేదా అంటూ ప్రశ్నించారు. ఇంతకూ ఎక్సైజ్ సీఐ గారు చెప్పిన రమేష్ ఎవరూ అని ఆరా తీయగా అతగాడు సిండికేట్ లో ప్రధాన పాత్రధారి అని బెల్టు షాపులకు మద్యం సరఫరా అతని కనుసనల్లోనే జరుగుతుందని తెలిసింది. కాగా ఎక్సైజ్ సిఐ బెల్ట్ షాపు నిర్వాహకుడితో మాట్లాడిన మాటలు చూస్తుంటే ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే సిండికేట్ దందా నడుస్తున్నట్లుగా తేటతెల్లమవుతుంది. "రమేష్ చెప్పలేదా" అనడంలో స్థానికులు పలు అర్థాలు వేసుకున్నారు. పై అధికారులు దాడులు నిర్వహిస్తున్నప్పుడు బెల్ట్ షాపుల నిర్వాహకులకు భద్రాచలం ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది ముందుగానే సమాచారం ఇస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వం నుండి వేలకు వేలు జీతాలు తీసుకుంటూ తమ విధులు సక్రమంగా నిర్వర్తించకుండా మామూళ్ల మత్తులో సిండికేటు నిర్వాహకులకు చేదోడు వాదోడుగా ఉంటున్న దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పట్టణంలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆదివాసీలమైన మాకు న్యాయం చేయరా..!

**ఇల్లందు, మే 05, ప్రజాజ్యోతి:**

దశాబ్దాలుగా మొక్కను నమ్ముకుని బతుకుతున్న వాళ్ళం.. ఏ ప్రభుత్వం వచ్చినా మాకు అన్యాయమే జరుగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాము. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ గరిమెళ్ళ పాడు గ్రామ ఆదివాసి గిరిజనులు. 1983 అప్పటి ముఖ్య మంత్రి ఎన్టీఆర్ కాలంలో దాదాపు 100 ఎకరాల మా భూమిని ఐటీడీఏ తీసుకున్నట్లు చెబుతున్నారు. గిరిజనులమైన మాకు జీవనోపాధి కోసం శాశ్వత ఉపాధి కల్పిస్తామని మమ్మల్ని నమ్మించి మా భూముల్లో నర్సరీని ఏర్పాటు చేయడం జరిగింది. కొంతకాలంగా మాకు ఉపాధి చూపించి ఉద్యోగస్తులమని నమ్మించారని, అనంతరం మాకు తెలియకుండా మా భూమిని ఐటీడీఏ సొంతం చేసుకుని 2010 సంవత్సరం నుండి కూలి పని సైతం లేకుండా మమ్ములను వెళ్ళగొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా గూడును గత ప్రభుత్వ హయాంలో రెండుసార్లు కూల్చివేసి నేలమట్టం చేసినా, గిరిజనులమైన తాము తమ పిల్లలతో పోలీస్ స్టేషన్ లో నిర్బంధించినా, పోరాటం చేసి చివరకు గవర్నర్ వరకు వెళ్లి వేసుకున్న గుడిసెలను కూల్చివేయకుండా కాంగ్రెస్, మిత్రపక్షాల మద్దతుతో ఆపుకోగలిగామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వమైన చొరవ చూపి తమ ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించి మాకు ఒక గూడును ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు. 2019లో ఎంపీ ఎన్నికల్లో మేము ఓటు వేయమని మాకు న్యాయం కావాలని నిరసన చేపడితే అప్పటికప్పుడు జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ఏపీవో, ఆర్డీవోలు, డీఎస్పీలు అందరూ వచ్చి మా గరిమెళ్ళ పాడు గ్రామానికి, మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ మాకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. దీంతో మరోసారి జెడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం మరోమారు ఓట్లను



వేయమని నిరాకరించడంతో మీకు ఉపాధి కల్పిస్తామని ఐటిడిఏ ఏపీవో, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ లు, ఎంపీడీవోలు అందరూ కలిసి దాదాపు ఐటీడీఏ నుండి రూ. 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులను మంజూరు చేస్తున్నట్లుగా అప్పటికప్పుడు కాగితాలను తెప్పించి మరోసారి నమ్మించి మోసం చేశాన్నారు. అనంతరం జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లో సైతం అప్పటి ఎమ్మార్వో నాగుబాయి, ఐటీడీఏ పీవోను తీసుకువచ్చి 10 రోజుల్లో మీ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ పత్రం సైతం రాసి ఇచ్చి మరోసారి మోసం చేశారని తెలిపారు. గిరిజనులమైన మమ్ములను ఐటీడీఏ కాకుండా అందరూ అధికారులు ఇప్పటికీ అనేక మార్లు మోసం చేస్తూనే ఉన్నారన్నారు. మా గిరిజనుల భూములైన గరిమెళ్ళ పాడు భూములలో గిరిజనేతరులకు అవకాశం కల్పిస్తూ ఐటిడిఏ టెండర్లు ఇచ్చిందని, అదే పనులను మాకు ఇచ్చినట్లయితే గరిమెళ్ళపాడు గిరిజనులందరం కలిసి చేసుకొని ఐటీడీఏకు చెల్లించాల్సిన మొత్తాన్ని మేమే చెల్లించి ఉపాధి పొందే అవకాశం ఉంటుందని వేడుకుంటున్నారు. కానీ మాకు ఏమాత్రం అవకాశం కల్పించకుండా మా పట్ల నిర్లక్ష్యాన్ని చూపుతున్న ఐటిడిఏ మాపై దయ చూపాలని కోరుతున్నారు. ఇప్పటికైనా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీ ఆదివాసీ నగర్ లో మేము వేసుకున్న నివాసాలకు ఇంటి నెంబర్లు కేటాయించి, గిరిజన ప్రాంతంలో మాకు స్వేచ్ఛ జీవించే హక్కును కల్పించాలని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా ఐటీడీఏ నర్సరీలో గిరిజనేతరులకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసి గిరిజనులమైన మాకు టెండర్లు ఇవ్వాల్సిందిగా ఆర్డర్లు జారీ చేయాలని వేడుకుంటున్నారు. మరోమారు మమ్ములను మోసం చేయాలని చూస్తే ఎవరికి అవసరం లేని మా జీవితాలు ఇలాగే గడిపేస్తామని తేల్చి చెప్పారు. మా మొర ఆలకించే నాయకులు, అధికారులు, ప్రభుత్వాలు లేనందున పార్లమెంట్ ఎన్నికల్లో తామందరం మరోసారి ఓట్లను బహిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. దయచేసి అమాయక గిరిజనులమైన మాపై జాలి చూపించి, ప్రజలకు వజ్రాయుధంగా ఉపయోగపడే ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రభుత్వం ఒకపక్క ప్రచారాలు నిర్వహిస్తుంటే మాకు న్యాయం జరగలేదంటూ మేము ఓటు వేయమంటూ ఒక ఊరు ఓట్లను బహిష్కరిస్తుంటే మాకు పాలకులు, అధికారులు ఎలాంటి న్యాయం చేస్తారో మేము వేచి చూస్తామంటున్నారు.

# మానుకోట పై గులాబీ జెండా ఎగరడం ఖాయం : జేడ్పీటీసీ పోశం

**మణుగూరు, మే 5, ప్రజాజ్యోతి**

స్థానిక కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని చిట్టయ్య గుంపులో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక జడ్పిటిసి పోశం నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కంటే మెరుగైన పథకాలు అని కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదు గాని కేసీఆర్ పై తిట్లు దేవుళ్ళపై ఓట్లు తో వేస్తూ కాలం వెళ్లదిస్తూ ఈ ఐదు నెలల కాలం లోనే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత మొదలైందని మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలనే కావాలని కోరుతున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం కాదు కదా తుప్పు పట్టిన ఇనప ముక్కను కూడా ఇవ్వదని అన్నారు. పాత పెన్షన్లు తప్ప కొత్త పెన్షన్లు ఊసే లేదు, రైతులకు 15 వేల పథకం పత్తా లేదు, పల్లెల్లో కరెంటు కోతులు, పట్టణాల్లో నీటి కోరతలు ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి



పాలు చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన అని అన్నారు హడావుడిగా ఆమలుగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఎన్నికల్లో ప్రజల చేత తిరస్కరించబడటం ఖాయమని అన్నారు. తెలంగాణ గొంతుకైనా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మహబూ బాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కూనవరం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు తాటి సరిత, మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు కాటిబోయిన సుజాత, మణుగూరు మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్ పాషా, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రామ సహాయం వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామిడి రామరెడ్డి, మండల నాయకులు మడి వీరన్నబాబు, బర్ల సురేష్, కంభంపాటి శ్రీను, కూనవరం గ్రామం పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంకా అర్జున్ రావు, జట్పుట్ వెంకన్న, పాయం కృష్ణారావు, ముత్తయ్య ఎనిక రాంబాబు, ఎనిక ముత్తయ్య, ఏనిక లక్ష్మి, ఇమ్మడి పద్మ, బూరక సుశీల పాల్గొన్నారు.

# శివరాం కుటుంబానికి ప్రభుత్వం సహాయ సహకారాలను అందిస్తాం..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 5, ప్రజాజ్యోతి:** ములకలపల్లి మండలంలోని ఒడ్డుగూడెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందిన బోడ శివరాం, గాయాలతో చికిత్స పొందుతున్న మరో వ్యక్తి గుగులోత్ శ్రీనులకు ,సంబంధించిన పూర్తి వివరాలు కలెక్టర్ ( పౌర సరఫరాలు) భద్రాద్రి కొత్తగూడెం వారి ద్వారా అడిగి తెలుసుకొని, ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరం అని కమిషనర్, పౌర సరఫరాలు, హైదరాబాద్ డి ఎస్ చౌహాన్ విచారం వ్యక్తం చేశారు. పిడుగుపాటుతో మృతి చెందిన బోడ శివరాం కుటుంబానికి ప్రభుత్వం వారు అందించే సహాయ సహకారాలను అందిస్తామని వారు ఆదేశాలను జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యాసంగి 2023 –24 సీజన్ లో గల మొత్తం (136) ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయవలసిందిగా, ఎలాంటి అనివార్య కారణాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండవలసిన కనీస మౌలిక సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. 12.38 కోట్ల రూపాయల ధరకు (867) మంది రైతుల నుంచి 5659.200 టన్నుల ధాన్యమును ఇప్పటివరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నుంచి కొనుగోలు చేయడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. అకాల వర్షాల వలన తడిచి పోయినటువంటి ధాన్యన్ని, ప్రతి గింజని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తామని రైతులు ఏలాంటి భయాందోళనకు గురికావద్దని రైతులకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.

# ఖాళీ అవుతున్న బీఆర్ఎస్

## దళితులకు ఎప్పుడు అండ గా ఉండేది కాంగ్రెస్ పార్టీ
## సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి





**జూలూరుపాడు, మే 5, ప్రజాజ్యోతి:** దళితుల సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జూలూరుపాడు మండల పరిధిలోనీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు.

**మోదుగ రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ చేరికలు..**

జూలూరుపాడు పంచాయతీ పరిధి లోనీ అంబేద్కర్ కాలనీ నుంచి బిఆర్ ఎస్ పార్టీకి చెందిన 120 కుటుంబాలు మోదుగు రామకృష్ణ ఆధ్వర్యం లో జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం తెచ్చి చట్టబద్ధత కల్పించడం, ఆహార భద్రత చట్టం, భూపంపిణీ, బ్యాంకుల జాతీయకరణ, పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు వంటి వాటితో దళిత, గిరిజన, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడింది కాంగ్రెసేనన్నారు. ఈ కార్యక్రమంలో మంద నరసింహారావు, సంతాపురపు పేరయ్య, మోదుగు మణికుమార్, ఎలుక పల్లి నరేష్, పోతురాజు ఆనందరావు, నారపోగు చిన్న నరసింహారావు, మంద కృష్ణయ్య, కంచపోగు నాగరాజు, కనకపుడి నరసింహారావు, నారపోగు కృష్ణ, మంద పెద్ద నరసింహారావు, మోదుగు కమలమ్మ, మంద సోవమ్మ, నన్నేపోగు జార్జి, పోతురాజు నరసింహారావు, తత్తర ముడి దుర్గా ప్రసాద్, సంతా పురపు ప్రవీణ్, గోలి ప్రవీణ్, మంద మహేష్, గార్లపాటి గణేష్, కంచ పోగు గోపి, సురేష్, కృష్ణయ్య, మోదు గు శ్రీకాంత్, ఎలుకపల్లి ఏసుమని, కనకపుడి దుర్గ, వీణ, పూజ పాల్గొన్నారు.

# ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేరు: రేగా



**గుండాల, మే 5, ప్రజాజ్యోతి:** ప్రజలు మోసపోయేందుకు సిద్ధంగా లేరని టిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అన్నారు. గుండాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రయత్నిస్తుందని ప్రజలు ఈసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రజల గుండెల్లో కూడుగట్టుకొని మూడోసారి అధికారంలోకి వస్తాడని కాంగ్రెస్ పార్టీ గ్రహించి గెలవలేమనే భీమతో అనేక హామీలు ఇచ్చి హామీలను నిలబెట్టుకోకుండా టిఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేయడం విడ్డూరమన్ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9 మొదటి సంతకం అన్ని హామీలపై ఉంటుందని చెప్పింది వారే తిరిగి అధికారంలోకి వచ్చాక వంద రోజులు హామీలను హామీలను పరిష్కరిస్తాం అన్నది వారే ఈరోజు తిరిగి వంద రోజుల్లో అవకాశం ఉన్న చేయలేని వారు పార్లమెంట్ ఎన్నికల్లో హామీలన్నీ నెరవేరుస్తాం టైం కావాలంటూ ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతుబంధు నాలుగు ఎకరాలకే పరిమితి చేసి రైతు భరోసా ఇవ్వకుండా దాన్యంకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వకుండా కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇవ్వకుండా మహిళలకు 2500 ఇవ్వకుండా అన్ని ఇచ్చేమంటూ మళ్లీ ఎన్నికలకు అడుగుతున్నారు. ప్రజలు నాలుగు నెలల్లోనే వీధి వీరి పాలనపై నమ్మకం లేదని తెలుసుకొని ఈసారి టిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి కంకల బద్ధులై ఉన్నారన్నారు. హామీలను నిలబెట్టుకోమని అన్నందుకు మాపై రేవంత్ రెడ్డి సీఎం అవదాలో మాట్లాడలేని మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. హామీలను అమలు చేయమని తప్ప ప్రజలపై ప్రజల కోసం అడగడం తప్ప కాంగ్రెస్ నాయకుల చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు భవాని శంకర్, వట్టం రాంబాబు, తెల్లం భాస్కర్, తిరు కొల్లూరి, రాము గడ్డం, రమేష్, మిట్ట రాములు, రాంబాబు, వీరన్న పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ పై ఫ్లయింగ్ స్క్వాడ్ దాడి

## భారీగా మద్యం స్వాధీనం



**దుమ్ముగూడెం, మే 5, ప్రజా జ్యోతి** దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం, బైరాగుల పాడు గ్రామాల మధ్య నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ఆదివారం సాయంత్రం టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి 40000 రూపాయల విలువ గల మద్యాన్ని సీజ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గం లో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిలువ చేసిన మద్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితం చర్ల మండలంలో మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటోని సీజ్ చేసిన టాస్కోఫోర్స్ అధికారులు ఆదివారం భద్రాచలం పట్టణంలో ఒక బెల్ట్ షాప్ పై దాడి చేసి 30 వేల రూపాయల విలువ గలిగిన మద్యం సీజ్ చేసి నిర్వహకుడిపై కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం తరలించినా, అమ్మినా పట్టిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

# ఓబీ యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాలి: ఆర్. మధుసూదన్ రెడ్డి



**మణుగూరు రూరల్, మే 5, ప్రజాజ్యోతి:** ఓబీ కార్మికుల సమస్యల పట్ల ఓబి యాజమాన్యాలు, ఓబీ కార్మికులు సమన్వయంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఓబీ యాజమాన్యాలు కూడా సానుకూలంగా స్పందించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ఓబి యాజమాన్యాలను, ఓబీ కార్మికులను కోరారు. ఆదివారం మెరుపు సమ్మె చేస్తున్న దుర్గా ఓబీ, మహాలక్ష్మి ఓబీ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అగ్రిమెంట్ లో అప్పుడున్న జీతం కంటే అదనంగా 1750 రూపాయలు పెంచి, 30 రోజులు డ్యూటీ చేసిన వారికి అదనంగా 500 రూపాయలు బోనస్ అని అగ్రిమెంట్ చేసుకున్నారని ఈ సంవత్సరం అగ్రిమెంట్ లో ఇప్పుడున్న జీతం కంటే అదనంగా 1000 రూపాయలు పెంచుతూ, 30 రోజులు డ్యూటీ చేసిన వారికి అదనంగా 1000 రూపాయలు బోనస్ అని అగ్రిమెంట్ చేశారని, ఈ అగ్రిమెంట్ ను మెజార్టీ ఓబీ కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ మెరుపు సమ్మె చేస్తున్నారని అన్నారు. 30రోజులు డ్యూటీ చేస్తే అదనంగా 1000 రూపాయలు బోనస్ అనే దానిని బేసిక్ వేతనంలో కలిపి ఇప్పుడున్న జీతం కంటే అదనంగా 2000 రూపాయలు పెంచాలని, దీనిని అన్ని విభాగాల కార్మికులకు వర్తింపజేయాలని ఓబీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఓబీ యాజమాన్యాలు, ఓబీ కార్మికులతో జరిపిన చర్చల్లో 1200 రూపాయలు పెంచడానికి ముందుకు వచ్చినట్టు తెలిసింది అన్నారు. ఓబి యాజమాన్యాలు, ఓబీ కార్మికులు సమన్వయంతో వ్యవహరించి సమస్యనుపరిష్కరించుకోవాలన్నారు. అందుకు ఓబి యాజమాన్యాలు కూడా తగిన చొరవ చూపాలన్నారు.

# ఓబీ వర్కర్ల వేతన పెంపుపై ఎమ్మెల్యే,సింగరేణి మధ్యవర్తిత్వం వహించాలి

### కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి



**మణుగూరు, మే 5, ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2, ఓసి 4, మణుగూరు ఓసి లలో మట్టి వెలికితీత (ఓ బి)పనులు నిర్వహిస్తున్న గుజరాత్ కు చెందిన ఓబి కంపెనీలు దుర్గ ఇన్ ఫ్రా మైనింగ్ కంపెనీ లిమిటెడ్ (డింపుల్ )మహాలక్ష్మి ఇన్ ఫ్రా మైనింగ్ కంపెనీ లిమిటెడ్ కంపెనీలలో పనిచేస్తున్న సుమారు 1300 మంది ఓబి వర్కర్ల వేతన పెంపు ప్రతిష్టంభన పై స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం మధ్యవర్తిత్వం వహించాలని సమస్య పరిష్కరించి సమ్మె విరివింప చేయాలని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు, ఈనెల మూడవ తేదీన ఐ ఎన్ టి యు సి అనుబంధ ఓ బి వర్కర్స్ యూనియన్ ఓబి యాజమాన్యాలతో చేసుకున్న ఒప్పందాన్ని నిరసిస్తూ గత మూడు రోజులుగా మణుగూరు ఏరియాలో మూడు ఓబి కంపెనీలలో ఓబి వర్కర్లు చేపట్టిన విధుల బహిష్కరణ శిబిరాన్ని ఆదివారం జేఏసీ నాయకులు సందర్శించారు. ఓ బి యాజమాన్యాలకు వర్కర్లకు మధ్య ఒక వారధిగా చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేసినప్పటికీ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరపం అని ఓ బి యాజమాన్యాలు ప్రత్యేకించి దుర్గా మేనేజర్ ముత్తు అహంకార ధోరణి ప్రదర్శించడం పట్ల నాయకులు నిరసన తెలిపారు. ఎవరి అండ చూసుకొని దుర్గ యాజమాన్యం తల బిరుసుతనంగా ప్రయత్నిస్తుందో తెలియటం లేదన్నారు. ఒకవైపు సింగరేణి అధికారులు మరోవైపు పోలీస్ అధికారులు మణుగూరు సిఐ కూడా కార్మిక సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించు కోమని హితవు పలికినా నేను మొనార్కుని నేను ఎవరి మాట వినను అని ముత్తు మాట్లాడటం పారిశ్రామిక సంబంధాలకు విఘాతం కలిగించే అంశంగా వారు అభివర్ణించారు. మణుగూరులో పారిశ్రామిక అశాం తికి కారణం అవుతున్న ముత్తు లాంటి వారిపై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కూడా గతంలో జేఏసీ కోరిందని కూడా వారు గుర్తు చేశారు. ఓబి వర్కర్లలో కూడా కొంత మంది ఓబి యాజమాన్యాల ఇన్ ఫార్మర్లు ఉన్నారని ఓబి యాజమా న్యాలు నేర్పిన చిలక పలుకులనే మాకొద్దు కార్మిక సంఘాలు మా యాజమాన్యాలే మాకు ముద్దు అని పదే పదే వల్లే వేయడం సమస్యను పక్కదో పట్టించడం కూడా సమిష్టి కాంట్రాక్ట్ కార్మిక ప్రయోజనాలకు నష్టకరమని ఇప్పటికైనా అలాంటి వారు పునరాలోచించాలని కార్మిక సంఘాల మధ్యవర్తిత్వం లేకుండా కార్మిక చట్టాలు అమలు కాలేదని వేతన ఒప్పందాలు జరగలేదని, ఈ విషయాన్ని చెడగొట్టే వారు పుల్ల పెట్టినా నిజమైన కార్మికులు కార్మిక సంఘాల నాయకుల నిస్వార్థ సేవలను అర్థం చేసుకోవాలని కార్మిక సంఘాలను గౌరవించాలని వారు సున్నితంగానే హితవు పలికారు, హై పవర్ కమిటీ వేతనాలు అమలు అయితే ఓబి వర్కర్లతో పాటు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సంతోషి స్తారని ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మూడో తేదీ వేతన ఒప్పంద సమయంలో అన్ని కార్మిక సంఘా లను కలుపుకొని ఓబి వర్కర్ల మనోభా వాలకు అనుగుణంగా వర్కర్లను కూడా భాగస్వాముల్ని చేస్తూ వేతన ఒప్పందం చేసి ఉంటే ఈ సమస్య ఉత్పనం అయి ఉండేది కాదని ఐ ఎన్ టి యు సి నాయకుల వైఖరిపై జేఏసీ నాయకులు అభిప్రాయ పడ్డారు, జరిగిన తప్పిదాన్ని సరి చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు, సింగరేణి యాజమాన్యం ఓబీ వర్కర్లకు మెరుగైన వేతన ఒప్పందం జరిగేలా సంక్షేమం, చట్టబద్ధమైన హక్కుల కోసం తగు చర్యలు వెంటనే చేపట్టా లని సమ్మె విరమింప చేసి ఓబి పనులు పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, పెనుగొండ నాగార్జున (ఐ ఎఫ్ టి యు) గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ (ఏఐటీ యూసీ) గద్దల శ్రీనివాసరావు (సిఐటి యు) వరదల సమ్మయ్య (కాంటాక్ట్ కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం) కందగట్ల సురేందర్, బానోత్ రామ్ సింగ్, (ఐ ఎఫ్ టి యు) చంద్రన్న వర్గం పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన వృక్షాలను తొలగించిన రేగా



**గుండాల, మే 5, ప్రజాజ్యోతి:** ఆదివారం కురిసిన భారీ వర్షాలకు విరిగిపడిన చెట్లను ప్రజలతో కలిసి రేగ కాంతారావు తొలగించారు. ఆదివారం గుండాల పర్యటన ముగించుకొని నుండి మణుగూరు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో అక్కడక్కడ భారీ వృక్షాలు కూలి పడటంతో విరిగిపడడంతో ప్రజలను పిలుచుకొని ఆ వృక్షాలను తొలగించి రహదారిని క్లియర్ చేశారు. మార్గమధ్యలో చెట్లు విరిగిపడడాన్ని గమనించి తనే స్వయంగా తన కార్యకర్తలతో చెట్లను తొలగించారు.

## ఎండీ. ఖాజామోయినుద్దీన్ కు ఘన నివాళి

### ఖాజామోయినుద్దీన్ మృతి విద్యుత్ కార్మికులకు తీరని లోటు

### సంతాప సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు వెల్లడి




**పాల్వంచ, మే 5, ప్రజాజ్యోతి:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఖాజా మొయినుద్దీన్ ఇటీవల మృతి చెందడంపై యావత్తు విద్యుత్ కార్మికులకు తీరని లోటు అని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు అన్నారు. హైదరాబాద్ విద్యుత్ సౌదా లో ఫోర్మెన్ గా విధులు నిర్వహిస్తున్న ఎండి ఖాజా మొయినుద్దీన్ హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూ గత నెల 29న హఠాత్తుగా మరణించారు. ఆయన తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్142) కు రాష్ట్ర అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆదివారం (హెచ్ 142 )కేటీపీయస్ ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.రామారావు ఖాజామోయినుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికుల పక్షాన ఎన్నో సమస్యలపై రాష్ట్ర స్థాయిలో పోరాటాలు చేశారని, వారి మృతి (హెచ్142) యూనియన్ కు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి చిరకాల స్నేహితులు ఎస్ దుర్గాప్రసాద్ ఏవో ఆడిట్ కేటీపీఎస్, మాజీ కార్మిక నాయకులు బొల్లెపల్లి కృష్ణమూర్తి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎం శివరాం, వెంపటి అనిల్, ఎర్రగడ్డ ప్రసాద్, వేణు, గోపయ్య, తొల్లెం కోటేశ్వరరావు, నాగేందర్, ప్రకాష్, చిన్న, శీను తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజ్ పూడిక తీత మరచిన పంచాయితీ



**చర్ల, మే 5, ప్రజాజ్యోతి:** చర్ల మండల కేంద్రంలో పలుచోట్ల డ్రైనేజీ పూడికలు తీసి యధావిధిగా రోడ్డు ప్రక్కల వేసి పంచాయితీ సిబ్బంది ఆదమరిచారు. పూడిక తీసి రెండు వారాలు కావస్తున్న ఇంతవరకు పూడిక ట్రాక్టర్ల పై తోలని అధికార యంత్రాంగం, మరలా ఆ పూడిక వర్షం వస్తే డ్రైనేజీలో పడి డ్రైనేజీ నిండి దుర్వాసన వెదజల్లుతాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని డ్రైనేజీ పూడికలు ఎత్తివేయాలని కోరుతున్నారు.

## పిడుగుపాటుకు పశువులు మృతి



**గుండాల, మే 5, ప్రజాజ్యోతి:** పిడుగుపాటుకు గుర్రై పశువులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గుండాల మండలం దామర్ తోవు గ్రామంలో చిన్న వెంకటయ్య బిక్షపతి ఎర్రయ్యలకు చెందిన పశువులు ఆదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షాలకు పిడుగుపాటు కు మూడు పశువులు మణుగూరు గుండాల రహదారిపై పిడుగు పడి మృతి చెందాయి.

## యార్లగడ్డ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్



**ములకలపల్లి, మే 5, ప్రజాజ్యోతి:** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దమ్మపేట సిపిఐ ఉద్యమ నిర్మాత స్వర్గీయ కామ్రేడ్ యార్లగడ్డ భాస్కర్ రావు మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఎంపిటిసి కొర్రీ భద్రం అధ్యక్షతన యార్లగడ్డ సంతాప సభను నిర్వహించారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ పాల్గోని మాట్లాడుతూ భాస్కర్ రావు చిన్న తనం నుండే సీపీఐ పార్టీ లో ఉంటూ ఎర్ర జెండా ఎత్తుకున్నారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి పార్టీ శాఖలు , గ్రామాలు , సభ్యులు పెంచేందుకు కృషి చేశారని, ఎంతో మందికి ఇండ్ల స్థలాలు , భూపోరాటాల ద్వారా అందించిన నాయకుడని కొనియాడారు. భాస్కర రావు అకాల మరణం సిపిఐ కి తీవ్ర నష్టమని, ఆయన భౌతికంగా దూరమైన ప్రతి పేదవాడి హృదయాల్లో చీరస్థాయ గా ఉంటారని అన్నారు. యార్లగడ్డ కుటుంబానికి ఎల్లప్పుడూ పార్టీ అండ దండలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసుఫ్, కో అప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, బానోత్ హర్యా , వీరు నాయక్ , పూనెం రాంచందర్, ముల్లంగి వీరభద్రా రెడ్డి, అనుముల సాయి, గంటశాల సంతోష్, సడియం నాగరాజు, పాయం బాబురావు, కట్టం నగేష్, కృష్ణ, పాల్గొన్నారు.